# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 04-06-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **యోగాను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు.**
2. **ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**
3. **వర్షాలు, వరదల పరిస్థితిని పర్యవేక్షించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.**
4. **ఆంధ్రప్రదేశ్‌లో రేషన్, పింఛన్, ఆరోగ్య కార్డులు వేరువేరుగా ఇచ్చేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నామని ఉపసభాపతి రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు.**
5. **ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపీఎల్-18వ సీజన్ కప్పును రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గెలుచుకుంది.**

========================

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు సమీపంలో నిర్వహించిన యోగాంధ్ర 2025 కార్యక్రమంలో యోగా ఔత్సాహికులు ఉత్సాహంగా పాల్గొనడాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. పులిగుండు జంట కొండల మధ్య ప్రకృతి నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమంలో 2వేల మందికిపైగా యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు. దీనిపై కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో చేసిన పోస్ట్ ను ప్రధానమంత్రి ఉటంకిస్తూ, "యోగా దినోత్సవం పై ఉత్సాహం పెరగడం హర్షనీయమన్నారు. యోగాను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.

------------------------

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 21వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర 2025 పేరుతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా పలు జిల్లాల్లో నిర్వహిస్తున్న యోగ కార్యక్రమాలపై మా ప్రతినిధి డి వి సత్యనారాయణ మరిన్ని వివరాలను అందజేస్తారు.

వాయిస్ .. 36 సెకన్లు

------------------------

ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో పోర్టులు, విమానాశ్రయాలు, ఫిషింగ్ హార్బర్లపై సంబంధిత అధికారులతో నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నౌకాశ్రయాలు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర ఆర్థిక వనరులుగా తీర్చిదిద్దనున్నామని చెప్పారు తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం విమానాశ్రయాల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు.

---------------------------

వర్షాలు, వరదల పరిస్థితిని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో వర్షాకాలం సన్నద్ధతపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, వర్షాలు సాధారణం కంటే ఎక్కువగా కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ సూచిస్తున్న నేపథ్యంలో.. అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో రేషన్, పింఛన్, ఆరోగ్య కార్డులను వేరువేరుగా ఇచ్చేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర శాసనసభలోని అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఉపసభాపతి నేతృత్వంలో శాసనసభ పిటీషన్ల కమిటీ నిన్న సమావేశమైంది. హెల్త్ కార్ట్ – రేషన్ కార్డు అనుసంధానించే అంశంపై చర్చించామని రఘురామకృష్ణరాజు ఈసందర్భంగా తెలియజేస్తూ,

వాయిస్ ...26 సెకన్లు

---------------------------

ఉగ్రవాదంపై భారత్ వైఖరిని తెలియజేస్తున్న అఖిలపక్ష ప్రతినిధి బృందాల విదేశాల పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఐరోపాలో పర్యటిస్తున్న భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలోని అఖిల పక్ష బృందం బెల్జియం దేశ రాజధాని బ్రస్సెల్స్ లో పర్యటిస్తోంది. గత రాత్రి బ్రస్సెల్స్ చేరుకున్న బృందం రెండు రోజుల పాటు సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ తీసుకుంటున్న చర్యలపై ఆ దేశ నాయకులకు వివరించనుంది. మరోవైపు భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు జైజయంత్ పాండా నేతృత్వంలోని అఖిల పక్ష ప్రతినిధి బృందం అల్జీరియా, సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్ల దేశాల పర్యటనలను ముగించుకుని నిన్న ఢిల్లీ చేరుకుంది.

---------------------------

ఆధార్ కార్డు తరహాలో భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని తెలంగాణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రి నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3 వేల 5 వందల మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని తెలుపుతూ,

వాయిస్.. 28 సెకన్లు

---------------------------

వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం ద్వారా ముందస్తు ఖరీఫ్ పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త భువనేశ్వరి తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో ఆమె నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ,

వాయిస్...26 సెకన్లు

కాగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్ పై విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం ఈరోజు రాత్రి 8 గంటల 40 నిమిషాలకు ప్రసారమవుతుంది.

---------------------------

దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి, పశ్చిమ దిశలో గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రెండురోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి ఎల్.నారాయణ పేర్కొంటూ...

వాయిస్...22 సెకన్లు

---------------------------

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపీఎల్-18వ సీజన్ కప్పును రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గెలుచుకుంది. గత సాయంత్రం అహ్మదాబాద్ వేదికగా పంజాబ్ కింగ్స్ - బెంగళూరు జట్ల మధ్య జరిగిన ఫైనల్ క్రికెట్ మ్యాచ్‌లో 6 పరుగుల తేడాతో బెంగళూరు విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. అనంతరం 191 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన పంజాబ్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 184 పరుగులు చేయడంతో బెంగళూరు గెలుపొందింది.

=====================